

సివిల్ సప్లయిస్ సభ్యునిగా 'పుట్టపూడి'



పి.సూర్య నారాయణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం నిరసనమెట్ల గ్రామానికి చెందిన జెడిపిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్య నారాయణ(అబ్బు)ను సివిల్ సప్లయిస్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. సివిల్ సప్లయిస్ సభ్యునిగా వీర వెంకట సూర్యనారాయణ నియమితులు కావడంపై ఆయనకు పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

బురద రహదారులతో అవస్థలు

- దశాబ్దాల కల నెరవేరేది ఎప్పటికో..?
- ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజలు
- చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి

ప్రజాశక్తి-అంబాజీపేట

కరకట్టపై దశాబ్దాల తరబడి రోడ్డు సదుపాయానికి నోచుకోకపోవడంతో వర్షాల సమయంలో తీర ప్రాంత వాసులు అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పి.గన్నవరం నియోజకవర్గం నుంచి వయా ఆర్.ఏనుగుపల్లి, కె.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి, కె.ముంజవరం, తొండవరం గ్రామాల మీదుగా వాకలగరువు వరకు విస్తరించి ఉంది. ఈ కరకట్టపై బీటీ రోడ్డు ఆధునికీకరించారు. వాకలగరువు వరకు సుమారు నాలుగు కి.మీ మేర దశాబ్దం తరబడి గ్రావెల్ రోడ్డు గా ఆధునికరణకు నోచుకోకపోవడంతో వర్షాల సమయంలో వాకలగరువు, తొండవరం ప్రాంతాల వాసులు నియోజకవర్గ కేంద్రమైన పి.గన్నవరం రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.



వర్షాల కారణంగా బురదమయంగా మారిన వాకలగరువు, తొండవరం ఏటిగట్టు

మూడు గ్రామాల మధ్య రోడ్డు విస్తరించారు

పి.గన్నవరం నుంచి అల్లవరం మండలం బెండమూర్లంక వయా ఓడలరేవు వరకూ వైనతేయ ఎడమ కరకట్ట సుమారు 28 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ ఏటుగట్టు రహదారిలో పి.గన్నవరం నుంచి కె.ముంజువరం వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర తారు రోడ్డు ఏర్పాటు చేశారు..గత ప్రభుత్వం హయాంలో అప్పటి ఎంపీ చింతా అనురాధ 216 వ జాతీయ రహదారి నుంచి వయా వాకలగరువు, తొండవరం మీదుగా ముంజవరం వరకు రహదారి నిర్మాణం విస్తరించారు. దశాబ్దాల నుంచి కరకట్టపై రోడ్డు నిర్మాణమునకు నోచుకోక వర్షాల సమయంలో బురదమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. సంబంధిత కూటమి శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్‌లు దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని తీర గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు.

కరకట్టపై రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి



వాకలగరువు నుంచి కె.ముంజవరం వరకూ కరకట్టపై సుమారు నాలుగు కి.మీ మేర రోడ్డు నిర్మాణం చేపడితే ఈ ప్రాంత వాసులు రాకపోకలకు దూర భారం తప్పు తుంది. వర్షాకాల సమయంలో వ్యవసాయ ఉత్పత్తులు రవాణాకు రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. మామిడికుదురు మండల వాసులతో పాటు తీర గ్రామా ల ప్రజలు నియోజక వర్గ కేంద్రమైన పి.గన్నవరం, ఎంఎల్ఎ క్యాంపుకార్యాలయానికి రాకపోకలు సాగించేందుకు ప్రయోజనం ఉంటుంది.

-మద్దిశెట్టి నాగ సత్యచంద్ర సుబ్బారావు, సర్పంచ్, వాకలగరువు

వ్యవసాయ పనులకు ఇబ్బందికరంగా ఉంది



కరకట్టను ఆనుకుని తమ వ్యవసాయ భూములకు వర్షాకాలంలో రాకపోకలు సాగించేందుకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాము. కరకట్టపై దశాబ్దాల తరబడి రోడ్డు నిర్మాణానికి నోచుకోకపోవడం వల్ల వర్షాకాలం నాలుగు మాసాలు వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు అవస్థలు పడుతున్నాము. దీనిపై సంబంధిత ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు దృష్టి సారించి దీర్ఘకాల సమస్యలు పరిష్కరిస్తామని ఆశిస్తున్నాము.

- పేరాబత్తుల వెంకటేశ్వరరావు, రైతు, తొండవరం

జిల్లాలో క్రైమ్ శాతాన్ని తగ్గించేందుకు కృషి

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా బి.కృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను శ్రీకాకుళం జిల్లా వాసినని, ఏలూరు రేంజ్ లో మొదటిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. జిల్లాలో క్రైమ్ శాతాన్ని తగ్గించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జిల్లాలో సుమారు 200 మందికి పైగా సిబ్బంది కొరత ఉందన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపడతామన్నారు.

విఘ్నేశ్వరస్వామిని దర్శించుకున్న ఎస్‌పి

అయినవిల్లి: డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీన జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బి.కృష్ణారావు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని బుధ వారం దర్శించుకున్నారు. వీరికి దేవదాయ శాఖ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఎస్‌పి బి.కృష్ణారావుకు స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఆయన వెంట సిఐ ప్రశాంత్ కుమార్, స్థానిక ఎస్ఐ రాజేష్ కుమార్ అన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి బి.కృష్ణారావు

మల్టీ డ్రగ్ థెరపీతో 'కుష్టు' నిర్మూలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రాథమిక దశలో కుష్టు వ్యాధిని గుర్తిస్తే మల్టీ డ్రగ్స్ థెరపీ ద్వారా పూర్తిగా నివారించవచ్చని అంగర పిహెచ్‌సి ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా ఈనెల 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు అంగర పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం చేయబడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో బుధవారం కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్పర్శ లేని, చెమట పట్టని మచ్చ ఉంటే దానిని కుష్టు వ్యాధిగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌వి టి.మేరీమణి, ఎన్ఎల్ఇపి నోడల్ పర్సన్ వినేటి వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిట్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపిహెచ్ఇఒ మల్లికార్జునుడు

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు 'పల్లా'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గాజువాక ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పల్లా శ్రీనివాసరావును విశాఖపట్నంలోని ఆయన నివాసంలో కలిసినట్లు జోగేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువా సన్మానించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నామినేటెడ్ పదవులలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు వివరించారు. పార్టీ విజయానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేష్ ఉన్నారన్నారు.



పల్లా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జోగేష్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-అమలాపురం

లయన్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అమలాపురం నూతన అధ్యక్షులు లయన్ రవణం వేణు గోపాలరావు అన్నారు. అమలాపురం సర్ సివి.రామన్ పాఠశాల ప్రాంగణం నందు బుధవారం 2024-25 అమలాపురం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లయన్ రవణం వేణు గోపాలరావు కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణా అధికారి, ఇన్సలేషన్ ఆఫీసర్ లయన్ కోఆర్డినేటర్ డివిఎస్.రాజు (రమేష్) విశిష్ట అతిథులుగా లయన్ వేలూరి సూర్యనారాయణ, లయన్ డాక్టర్ పిఎస్.శర్మ బి.శ్రీనువాసరెడ్డి హాజరయ్యారు. నూతన కార్యవర్గంతో లయన్ డివిఎస్.రాజు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వేణు గోపాలరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు లయన్స్ క్లబ్ కార్యదర్శిగా మద్దెల వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గా పొత్తూరి వెంకటపతి రాజు నియమితులయ్యారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా లయన్ గుర్రం రామకష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమం అనంతరం లయన్ జంపన వర్మ వందన సమర్పణ చేశారు. అమలాపురం లయన్స్ క్లబ్ సభ్యులు రవణం వేణు మిత్ర బృందం. సర్ సివి.రామన్ సంస్థల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్అధ్యక్షునిగా ఎన్నికైన వేణుగోపాలరావుకు సత్కారం

నిత్యాన్నదానానికి రూ.10వేల విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు రూరల్

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాత విరాళం అందజేశారు. రాజమహేంద్రవరానికి చెందిన క్రొవ్విడి సర్వేశ్వరరావు, అనసూయ దంపతులు వారి పెళ్లి రోజు ప్రతి సంవత్సరం జనవరి 26న అన్నదానం జరిపించు నిమిత్తం రూ.10 వేలు బుధవారం విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. ఆలయ అర్చకులు మరియు సిబ్బంది దాతకు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారన్నారు.

బాలబాలాజీ ఆదాయం రూ.రూ.2.07 లక్షలు

శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు ఈ రోజు లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,54,056 మరియు నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.53,010 వెరశి మొత్తం రూ.2,07,066 ఆదాయం వచ్చిందన్నారు ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు. స్వామి వారిని 3,581మంది దర్శించుకోగా,2,649మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.



దాతకు చిత్రపటం అందిసున్న ఆలయ సహాయ కమిషనర్

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ముస్లింలు బుధవారం భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలను నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ముమ్మిడివరం రూరల్: మత సామరస్యానికి ప్రతీక అయిన మొహరం వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ముస్లిం వీధిలోని బిబి జైనబ్ పిర్లపంజా నందు మొహరం సందర్భంగా మాతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రవక్త మౌలానా మహమ్మద్ షంషి ప్రసంగించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మొహరం సంతాప దినాలు ముగిసిన నేపథ్యంలో పలు గ్రామాల్లో ముస్లింలు మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం, అంగర, గ్రామాల్లో మసీదుల వద్ద పీర్లను ప్రత్యేకంగా అలంకరించి గుమ్మటాలతో గ్రామాల్లో ఊరేగింపు జరిపారు. అంగర మసీదులో మస్‌జద్-ఎ-ఇబ్రహీం నందు మతవల్లి మహమ్మద్ అబ్బాస్ హుస్సేన్ ఆధ్వర్యంలో మసీద్ ఇమామ్ మహమ్మద్ నాజీం అక్తార్ మొహరం ప్రాముఖ్యతను వివరించారు. పలు గ్రామాల చెందిన ముస్లింలు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మొహరం సంతాప దినాలు బుధవారంతో ముగిశాయి. పదకొండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ముస్లింలు మాతం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ద్రాక్షారామ, హసన్ బాద, కోట, మాచవరం గ్రామాల నుంచి ఇతర జిల్లాల నుండి, ఇతర రాష్ట్రాల నుంచి ముస్లింలు మాతం, ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా పీర్లను అలంకరించి గుమ్మటాలు ఊరేగించారు. కార్యక్రమాలలో పాల్గొన్న వారికి భోజనసౌకర్యాలు ఏర్పాటు చేశారు.



ముమ్మిడివరం మసీదులో మాతం చేస్తున్న ముస్లింలు



రూ.10వేలు సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

బాలిక వైద్యానికి రూ.10వేల సాయం

ప్రజాశక్తి-మామిడికుదురు రూరల్

పాశర్లపూడికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని పాముల తిరుమలరావు కుమార్తె అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్య ఖర్చులకు మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయాన్ని బుధవారం బాలికకు అందజేసి వారు మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల రామ సత్యనారాయణ, జాలెం శ్రీనివాస్ రాజా,కంకిపాటి నరసింహారావు,తుండూరి శ్రీనివాసరావు, అప్పనపల్లి ఉపసర్పంచ్ మేడేపల్లి చిన్న సత్యనారాయణ, మంద గాంధీ తదితరులు పాల్గొన్నారు.

50 శాతం వరినాట్లు పూర్తి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తొలకరి ఊడ్పులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటివరకు 50 శాతం వరి నాట్లు పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. కె.గంగవరం మండల పరిధిలో ఇప్పటివరకూ 2320 ఎకరాలు వెదజల్లడం ద్వారా, 3180 ఎకరాలు నాట్లు వేయడం ద్వారా మొత్తం 5500 ఎకరాల్లో నాట్లు పూర్తి అయ్యాయని అనాన్రు. అధికవర్షాల వలన ఎటువంటి నష్టం లేనప్పటికే ఎవరైనా నీట మునిగితే పైన సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ పంటను కాపాడు కోవలడిందిగా సూచిస్తున్నాము అలాగే ఖరీఫ్ 2024 కు సంబంధించి ఈ పంట నమోదు నెలాఖరు నుంచిప్రారంభమవుతుందనీ రైతులందరూ సిద్ధంగా ఉండాలి అని వ్యవసాయాధికారి రవి తెలియజేశారు. మరో రెండు వారాల్లో వరి నాట్లు మొత్తం పూర్తవుతాయని ఆయన వివరించారు. అధిక శాతం స్వర్ణ రకం తొలకరి కి నాట్లు వేస్తుండగా మరో 10% బోండాల రకం నాట్లు వేస్తున్నట్లు ఆయన వివరించారు. తొలకరి కి సంబంధించిన ఎరువులు కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా రవి తెలిపారు.



వేగాయమ్మ పేటలో నాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

ఘనంగా ఏకలవ్య జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల పలుచోట్ల ఏక లవ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.

అమలాపురం: పట్నంలోని 27వ వార్డులో ఘనంగా ఏకలవ్య జయంతి నిర్వహించారు. ఎపి ఎరుకుల గౌరవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రామకష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్ల పవన్‌కుమార్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల., కోయ లంబాడా కులాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తులలో ఏకలవ్యుడు మహోన్నతమైన వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి తేజస్విని, సేలం ఏడుకొండలు, సజ్జ సూరిబాబు, శిలం ఆంజనేయులు తదితరులు పాల్గొ న్నారు.

ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తంలో ఏకలవ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు అధ్యక్షతన బాలయోగి పార్కులో ఏకలవ్యుని చిత్రపటానికి సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, దళిత నాయకుడు ఇసుక పట్ల రఘుబాబు, ఎస్ఐ కెఎం.జోషి, కూటమి నాయకులు, వైసిపి నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దలను దుశ్శాలువాలు కప్పి సత్కరించారు .కార్యక్రమంలో సంక్షేమ సంఘానికి చెందిన చెంచుకోట సత్యనారాయణ, గాడ రమేష్, మానుపాటి రాంబాబు, మొగలి వెంకటేశ్వరరావు, వనుము నాగబాబు,అమలదాసు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో ఏకలవ్యుని జయంతి



బివి.రమణయ్య విగ్రహం వద్ద పలువురి నివాళి


మాజీ ఎంఎల్ఎ రమణ్యయకు నివాళి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రంలో భారత రిపబ్లికన్ పార్టీ అల్లవరం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఎ బివి.రమణయ్య 90వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఆయన చేసిన సేవల పలువురు కొనియాడారు. కార్యక్రమంలో కె.భాస్కరరావు, సత్యనారాయణ, ఎస్.బాబురావు, పి.తణుకులు, ఆర్ యజ్ఞశ్రీ, వి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ముమ్మిడివరంరూరల్: సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు అద్యుడు, రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, ఆంధ్రా అంబేద్కర్, ఆర్‌పిఐ మాజీ ఎంఎల్ఎ బివి.రమణయ్య 90వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పొలమ్మ చెరువు బుద్ధ పార్కు అవరణలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటి, అభ్యుదయ సంఘాలు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో బివి.రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రమణయ్య అసెంబ్లీలో పేదల సమస్యలపై మాట్లాడి వాటికి పరిష్కారమార్గాలు చూపారన్నారు. అప్పటి వరకు ప్రయివేటు యాజమాన్యాల చేతిలో ఉన్న వసతి గృహాల స్థానే, ప్రభుత్వ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వర రావు, కాశి సింహాద్రి వర్మా,. సబ్బతి సత్యనారాయణ, ఎన్ఎం రుషి, బళ్ల సత్యనారాయణ, దడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎంపీ విజయసాయి రెడ్డిపై పిఎస్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి-కడియం(మండపేట)

పాత్రికేయుల సమావేశంలో జర్నలిస్టలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ ఎంపి విజయ సాయి రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఎపియుడబ్ల్యూజె మండపేట శాఖ సభ్యులు టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఎపి జర్నలిస్టలను దుర్భాషలాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జర్నలిస్ట్ వృత్తిని కించపరిచారని, బెదిరించారని పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేయాలని కోరుతూ టౌన్ ఎస్ఐ నాంచరయ్యకు ఫిర్యాదు అందజేశారు. కార్రమంలో రామచంద్రపురం డివిజన్ ఎపియుడబ్ల్యూ జె నాయకులు టపా రామకృష్ణ (ఎసిటి న్యూస్ ఎడిటర్), యార్లగడ్డ ప్రసాద్ (టివి5) తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం:** జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి క్షమాపణలు చెప్పాలంటూ అమలాపురం గడియారం స్తంభం సెంటర్లో బుధవారం అమలాపురం జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. **పి.గన్నవరం:** రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ పి.గన్నవరం నియోజవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో పి.గన్నవరం త్రీ రోడ్డు జంక్షన్ లో జర్నలిస్టులు బుధవారం నిరసన తెలిపారు. తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఐ టి.శివకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పిల్లి శేఖర్, చోడిపనీడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన 'వాడపల్లి'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తొలి ఏకాదశి పురస్కరించుకుని వాడపల్లి వెంకన్న ఆలయం యాత్రికులతో కిక్కిరిసింది. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సమగ్ర శిక్షణ రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఐఎఎస్ కల్యాణి దంపతులు, దేవదాయ శాఖ గొల్లపూడి ఆర్‌జెసి రత్నరాజులు స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

విద్యుత్తులైన్ల మరమ్మతుల కారణంగా గురువారం అంకంపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ బుధవారం తెలిపారు. అంకంపాలెం, మెర్లపాలెం, లొల్ల, వాడపల్లి, ఆత్రేయపురం, నార్కెడిమిల్లి, వసంతవాడ, కట్టుంగ గ్రామాలకు గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

హాస్టల్ పరిసరాల్లో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో బుధవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ ఆధ్వర్యంలో చెత్తను తొలగింపు పనులు చేపట్టారు. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ విషయాన్ని అమలాపురం నియోజకవర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జ్ పొలమూరి మోహన్‌బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావులు కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ దష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ డిఎల్‌పిఒ పి.బొజ్జిబాబును బాలికల హాస్టల్ పరిశీలనకు పంపారు. దీంతో హాస్టల్ పరిసరాలలో ఉన్న చెత్తను జెసిబి ద్వారా తొలగించడంతోపాటు హాస్టల్‌కి వెళ్లే ప్రధాన రహదారికి రెండు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించారు. అలాగే జెడ్‌పి ఉన్నత పాఠశాలకు వెళ్లే ఆర్అండ్‌బి ప్రధాన రహదారి ఆక్రమణను కూడా తొలగించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చీకట్ల ఏసుబాబు, గ్రామ పెద్దలు మద్దింశెట్టి సీతారామస్వామి, జొన్నాడ చిన్ని,సుంకర బుజ్జి, గనిశెట్టి కిషోర్,నాగిరెడ్డి నాగబాబు, గనిశెట్టి రాము, దేవరపల్లి నాగబాబు, అనుజూరు గోవిందు, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



చెత్త తొలగింపును పరిశీలిస్తున్న గొల్లవిల్లి సర్పంచ్ శ్రీదుర్గ

ప్రజాధనాన్ని దోచుకున్న వారిని వదిలేదు లేదు

ప్రజాశక్తి - కోటనందూరు

గత వైసిపి పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని, సహజవనరులను దోచుకున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు అన్నారు. బుధవారం తేటగుంటలోని ఎంఎల్ఎ కార్యాలయంలో కోటనందూరు, తుని పట్టణ, రూరల్ మండలాలకు చెందిన ముఖ్య నేతలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ యనమల దివ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై దష్టి సారించామని అన్నారు. సహజ వనరులను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఎంఎల్ఎ యనమల దివ్య మాట్లాడుతూ మూడు మండలాల్లో ఉన్న ప్రధాన సమస్యలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, వాటి ప్రాధాన్యతను బట్టి దశలవారీగా ఆ పనులు నిర్మాణం చేపడతామని అన్నారు. ఐక్యతతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, బాబు, అంకమరెడ్డి బుల్లిబాబు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు, చిత్రంలో ఎంఎల్ఎ దివ్య

డ్రెయినేజీల ఆక్రమణలను తొలగించాలి: కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలో తక్షణమే డ్రెయినేజీల ఆక్రమణలను తొలగించాలని నగర కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించారు. బుధవారం ఆయన మిలిటరీ రోడ్డులోని చీడిలపోర డ్రెయిన్, డి-మార్ట్ ప్రాంతంలోని డ్రెయినేజీల వద్ద జరుగుతున్న పూడిక తీత పనులను పర్యవేక్షించారు. చీడిలపోర వద్ద ప్రధాన డ్రెయినేజీలో గుర్రపు డెక్క పేరుకు పోవడాన్ని గుర్తించి రెండు మూడు రోజుల్లో తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే డి-మార్ట్ ప్రాంతంలో కొంతమంది డ్రెయినేజీలపై సిమెంట్ స్లాబ్ లు వేయడంపై ఆయన మండిపడ్డారు. డ్రెయినేజీలపై వేసిన సిమెంట్ స్లాబ్‌లను ఒకటి రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించుకోవాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో నగరపాలక సంస్థ తరపున తొలగించి అందుకు అయ్యే ఛార్జీలు వసూలు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. సర్పవరం జంక్షన్‌లోని నమ్మ టాయ్‌లెట్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో డిసిపి హరిదాస్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, ఇన్‌స్పెక్టర్ సత్తెప్ప నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



క్షేత్ర స్థాయి పరిశీలనలో ఆదేశాలు ఇస్తున్న కమిషనర్


పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభిస్తున్న డిఎస్‌పి లతాకుమారి

మహిళల రక్షణే ధ్యేయం : డిఎస్‌పి

ప్రజాశక్తి - జగ్గంపేట

మహిళలకు రక్షణే ధ్యేంగా పోలీసు శాఖ పని చేస్తుందని డిఎస్‌పి లతాకుమారి అన్నారు. బుధవారం మండలంలోని కాట్రావులపల్లిలో పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యధిక కేసులు కాట్రావులపల్లి గ్రామం నుంచి నమోదు అవుతున్నాయని అన్నారు. అందుకే ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీస్ అవుట్ పోస్ట్‌ను గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈజ్ టీచింగ్, మహిళలకు ఎటువంటి హానీ జరగకుండా ఉండేందుకు పోలీస్ అవుట్ పోస్ట్ ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ అవుట్ పోస్ట్‌లో జగ్గంపేట పోలీస్‌స్టేషన్ నుంచి ప్రతిరోజు ఎఎస్ఐ, హెచ్‌సి, మరో ఇద్దరు స్టాఫ్ అందుబాటులో ఉంటారని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఎత్తివేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ రామకృష్ణ, ఎఎస్ఐ నూకరాజు, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సుగుణ రావు, సుంకర సీతారామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వాల నమోదుకు కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి జనసేన కార్యకర్త క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించేందుకు కృషి చేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి పిలుపునిచ్చారు. స్థానిక జనసేన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి జనసేన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మురంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షులు పొలమర శెట్టి సత్తిబాబు, ఒబిలిశెట్టి గణేష్, కటారి శ్రీను, మంచం సాయిబాబు, మడగల శ్యాం కుమార్, కొప్పిరెడ్డి నాగబాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల రామస్వామి

యానాం వార్తలు



మునిస్వామిని సత్కరిస్తున్న నూతన కార్యవర్గం ప్రతినిధులు

డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా యానాం ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఏలూరు శివప్రసాద్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌గా శేరు కమల శ్రీనివాసరావు, సెక్రటరీగా కట్టా ఆనంద్, ట్రెజరర్‌గా అత్తిలి గోవిందరాజు, జాయింట్ సెక్రటరీగా బల్లిపాటి మునలయ్య, సలహాదారుగా బొడ్డు నాగ సూర్యప్రసాద్, కమిటీ సభ్యులుగా శేరు వెంకటేశ్వరరావు, ఎనమదల రాంబాబు, సెమ్మ వీరవెంకటసత్యనారాయణ, చేటకాల సుబ్బారావు, బేతళం సత్యనారాయణ, మట్టపర్తి దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం ఆర్ఎఒ మునిస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

మత్స్యకారుల ఖాతాల్లో జీవన భృతి జమ

ప్రజాశక్తి - యానాం

చేపల వేట నిషేధం నేపథ్యంలో యానాంలోని 4,705 మంది మత్స్యకారులకు రూ.6,500 చొప్పున పుదుచ్చేరి ప్రభుత్వం జీవనభృతిని వారి ఖాతాల్లో జమ చేసినట్లు మత్స్యశాఖ సహాయ సంచాలకులు డి గొంతియ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంకా ఎవరికైనా ఈ సహాయం పొందని వారు ఉంటే ఈ నెల 22వ తేదీలోగా యానాం మత్స్యశాఖకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గృహ నిర్మాణ రుణాల నిధుల మంజూరు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి స్లమ్ క్లియరెన్స్ బోర్డు ద్వారా యానాంలో గృహ నిర్మాణం చేపట్టిన ఆయా లబ్దిదారులకు నిధులు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు, మూడు విడతలకు సంబంధించి మొత్తం 61 మంది లబ్దిదారులకు రూ. 88.20 లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో రెండో విడతలో 50 మంది లబ్దిదారులకు రూ.80 లక్షలు, మూడో విడతలో 11 మంది లబ్దిదారులకు రూ.8.20 లక్షలు మంజూరు కాగా ఆయా లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.

విజయసాయి రెడ్డిపై జర్నలిస్టుల ఫిర్యాదు

ప్రజాశక్తి -గోకవరం

జర్నలిస్టులుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిపై బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ బుధవారం గోకవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ ఫోర్త్ స్టేట్‌గా పిలవబడే జర్నలిస్టులను దుర్భాషలాడిన విజయసాయి రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. అధికారులు, నాయకులు జర్నలిస్టులపై భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు పునరావత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రజకుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

రజకుల అభివద్ధి కోసం అనేక జిఒలు ఉన్నా ప్రభుత్వాలు వాటిని కింది స్థాయిలో అమలు చేయడం లేదని ఉమ్మడి గోదావరి జిల్లా రజక సంఘం నాయకులు చిలకల కట్లయ్య అన్నారు. ఆయన బుధవారం మండలంలోని తాళ్లపూడిలో రజకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ రజకుల కోసం చెరువులు తవ్వించడంతోపాటు ధోబీఖానాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నిచోట్ల ఈ పనులు కానరావడం లేదన్నారు. గ్రామాల్లో రజకులను చిన్నచూపు చూస్తున్నారంటూ తమ న్యాయమైన కోరికలను రజకులు అందుకోలేకపోతున్నారన్నారు. రజకుల సంక్షేమం కోసం జిఒ నెంబర్ 62 ప్రకారం ప్రతి ఆరు నెలలకు జిల్లా స్థాయిలో నిర్వహించాలంటూ వీరి ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు గోపాలపురం ఎంఎల్ఎగా ఉన్న సమయంలో రజకులకు భవనాలు కట్టించి ఇచ్చారని, అందరు ఎంఎల్ఎలు వారి నియోజకవర్గాల్లో రజకుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలపై ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి-తాళ్లపూడి, చాగల్లు

రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ భద్రతతో పాటు టెండర్ విధానం రద్దు వంటి పలు సమస్యలపై గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్ఎ స్పందిస్తూ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.

రాధాకృష్ణులకు వెండి కిరీటాలు

ప్రజాశక్తి-కడియం

కడియం మేకల దిబ్బ ప్రాంతంలోని ఆలయంలో రాధా కృష్ణులకు సూరపురెడ్డి పెదకాపు కుమారుడు వీర్రాజు, విజయలక్ష్మి దంపతులు బుధవారం వెండి కిరీటాలు బహూకరించారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా సుమారు రూ.60 వేల విలువైన కిరీటాలను అందించి పూజలు నిర్వహించారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నారాయణపురంలోని శ్రీగౌతమీ జీవ కారుణ్య వద్దుల ఆశ్రమాన్ని కలెక్టర్ ప్రశాంతి బుధవారం సందర్శించారు. అక్కడ వృద్ధులతో మాట్లాడారు. ఆశ్రమం ఆవరణలో జామ మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ వృద్ధులకు చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారి బాగోగులు చూడాలని నిర్వాహకులకు సూచించారు. నిరాదరణకు గురుదైన వృద్ధుల పట్ల, అనాథ పిల్లల పట్ల మానవత్వంతో వ్యవహరించాల్సి ఉందన్నారు. వారికి మనం ఉన్నామనే భరోసా కల్పించి, మన వంతుగా చేయూతను అందించాలని తెలిపారు. ఆశ్రమ నిర్వహణ పట్ల మరింత జాగ్రత్త వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వద్ధాశ్రమంలో 66 మంది వృద్ధులతోపాటు 22 మంది అనాథ పిల్లలకు ఆశ్రయం ఇస్తున్నట్లు నిర్వాహకులు ఇఒ వి.పల్లంరాజు వివరించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధుల కోసం పిల్లల కోసం దాతలు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడం, అన్నదానం చేయడం వంటి కార్యక్రమాలు స్వచ్ఛందంగా పాల్గొనడం జరుగుతుందని వివరించారు. వృద్ధులకు ఉదయం అల్పాహారం కోసం రూ.2 వేలు, ఒక పూట భోజనం కోసం రూ.4,500, అనాథ పిల్లల అల్పాహారం కోసం రూ.వెయ్యి, ఒక పూట భోజనం కోసం రూ.2,500 ఇస్తే వారి పేరున ఏర్పాట్లు చేస్తారని తెలిపారు.

ఎంఎల్ఎ వల్లే హాస్టల్స్‌లో సదుపాయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎగా ఎన్నికైన ఆదిరెడ్డి శ్రీనివాస్ వల్లే నెలరోజులు తిరగకముందే బిసి సంక్షేమ వసతిగృహాల్లో సదుపాయాలు కల్పించారని టిడిపి నాయకులు అన్నారు. వై.జంక్షన్‌లోని బిసి బాలుర వసతి గృహాన్ని బుధవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా టిడిపి రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా మీడియాతో మాట్లాడారు. గత వైసిపి పాలనలో మాజీ ఎంపీ మార్గాని భరత్, మంత్రి చెల్లుబోయిన వేణు బిసి సామాజిక వర్గానికి చెందిన వారైనా కనీస సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. భరత్ తనకు ఆదాయం వచ్చే వాటిపైనే దృష్టి పెట్టి, పైపై మెరుగులకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు బిసి బాలుర వసతిగృహంలో 22 బాత్‌రూమ్‌లకు మరమ్మతులు చేయించారన్నారు. అలాగే గణేష్ చౌక్ వద్ద ఉన్న బిసి బాలికల వసతిగృహంలో 18 నుంచి 20 బాత్ రూమ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇలాంటి చిన్న పనులు కూడా గత వైసిపి బిసి ప్రజాప్రతినిధులు చేయలేక పోయారని విమర్శించారు. టిడిపి పాలనలోనే బిసిలకు న్యాయం జరుగుతుందనే దానికి ఈ వసతిగృహాలే నిదర్శనమన్నారు. వారి వెంట టిడిపి నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్, కార్యదర్శి కిలపర్తి శ్రీను, నాయకులు కొల్లి బుజ్జి, రుంకాని విజయ్, కడియాల వీరభద్రరావు, చింతపల్లి నాని, శ్యామ్ కడియాల శ్రీనివాస్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బర్రే ఆనంద్‌కుమార్

గత కలెక్టర్ మాధవీలతపై ఫిర్యాదు చేస్తాం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గత కలెక్టర్ కె.మాధవీలత అవినీతి, అక్రమాలపై నూతన ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్టు స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)"ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బర్రే ఆనంద్‌కుమార్ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కలెక్టర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా, మేజిస్ట్రేట్‌గా కాకుండా వైసిపి కార్యకర్తగా వ్యవహరించారన్నారు. అవినీతి, అక్రమాలకు తోడుగా నిలుస్తూ కొండలు, మెట్టలు, చెరువుల్లో మట్టి, ఇసుక వంటి సహజ సంపదను దోచి పెట్టడమే కాకుండా ప్రభుత్వ భూములను చాలావరకు అన్యాక్రాంతం చేశారన్నారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చేస్తే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. ఈ మేరకు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన మాధవీలత అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. రాజానగరం మండలం, శ్రీకష్ణపట్నంలో సుమారు 80 ఎకరాల సీలింగ్ భూమి నిరుపేదలకు చెందాల్సిందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ ఆ సర్వే నంబర్లను బ్లాక్‌లో పెట్టడం తప్ప అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తక్షణమే ఆ భూమిని పేదలకు పంచాలని 2022 జూన్ 6న కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ భూమిని గత కలెక్టర్ వారం రోజులకే ప్రయివేటు వ్యక్తికి ధారాదత్తం చేసే విధంగా మొత్తం సర్వే నెంబర్లను బ్లాక్‌లో నుంచి తీయించేశారని తెలిపారు. ఈ విషయమై విజయవాడలో సిసిఎల్‌ఎకి వెళ్లి స్పెషల్ చీఫ్ సెక్రటరీకి స్వయంగా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఐటి సెల్ విభాగంలో వాటి వివరాలను పరిశీలించాల్సిందిగా, అసిస్టెంట్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారన్నారు. రెండు గంటల పాటు ఆ భూముల వివరాలను పరిశీలించినప్పటికీ, వాటి వివరాలు కనబడకుండా తీసేశారన్నారు. దీనిపై విచారణ చేస్తామని అధికారులు చెప్పారన్నారు. కాని ఆ తర్వాత రోజునే జక్కంపూడి రాజా రెవెన్యూ మంత్రి, సిసిఎల్ఎ అధికారులను కలిసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. దీంతో విచారణ ఆగిపోయిందన్నారు. మూడు సార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఆ సీలింగ్ భూములను ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. రాజానగరం నియోజకవర్గంలోని మునగాల కొండ, రఘుదేవపురం కొండ, నాగంపల్లి కొండ, నల్గొండ కొండ, రామచంద్రాపురం కొండ, కాటవరం కొండ, కోటి కేశవరం కొండ, ముగ్గుళ్ల నుంచి కూనవరం వెళ్లే దారిలో మెట్ట, జి.యర్రంపాలెం వద్ద ఉన్న కొండ ఇలా దాదాపుగా తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నా ఏ కొండను, మెట్టను వదిలిపెట్టలేదన్నారు. ప్రకృతి సంపదను మొత్తం వైసిపి నాయకులతో కలిసి దోచేశారన్నారు. ఎలాంటి అనుమతులు ఇవ్వలేని ఆర్‌టిఐ ద్వారా మైన్స్ శాఖ తెలిపిందన్నారు. ఈ విషయమై అప్పటి కలెక్టర్ మాధవిలతకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 30 నుంచి 60 అడుగుల లోతులో చెరువుల్లో తవ్వకాలు చేశారన్నారు. మునగాల ఎస్‌సి పేటలో సోషల్ వెల్ఫేర్ భూమిని సైతం వైసిపి నాయకులకు అన్యాక్రాంతం చేసేలా సహకరించారన్నారు. అన్ని గ్రామాల్లోనూ రికార్డులను తారుమూరు చేసి విచ్చలవిడిగా భూ దందా చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ఐఎఎస్ స్థాయి అధికారులు కూడా ఇంత నిస్సిగ్గుగా, చట్టాలకు భయపడకుండా వ్యవహరించడంపై జిల్లా ప్రజలందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నూతన ప్రభుత్వం సమగ్ర విచారణ చేయడానికి కమిటీ వేస్తే అన్ని ఆధారాలు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో వి.శ్రీను, విజ్జిన వీర్రాజు, కొత్తపల్లి మహేష్, విజ్జిన రాంబాబు, దేగపాటి ప్రశాంత్ కుమార్, వేమవరపు రాజు, కాకి హనుమంతు, వందే లక్ష్మణరావు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా పార్కును అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వలసపాలక పార్కును పర్యావరణహితంగా అభివృద్ధి చేయాలని వార్డు మాజీ మెంబర్ మేడిశెట్టి వెంకటరమణ కోరారు. బుధవారం స్థానిక వలసపాకల పార్కులో వాకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్క్ స్థితిగతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసపాకల పార్కు అభివృద్ధికి పంచాయతీ రూ.40 లక్షలు ఖర్చు చేసినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటనలు వస్తున్నాయని, కానీ ఆ ప్రకటనలు ఆచరణలో అమలు కావడం లేదన్నారు. అసౌకర్యాలతో పార్కు ఉండటంతో వాకర్లు రాక, అవి అసాంఘిక కార్యకలాపాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్కు పరిస్థితిపై అధికార యంత్రాంగానికి ఎని దఫాలు వివరించినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఇప్పటికైనా అధికార యంత్రాంగం పార్కు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే పార్టీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జగన్నాథం, సత్యనారాయణ, శ్రీనివాస్, వీరబాబు, వీరభద్రం, సతీష్, గంగరాజు పాల్గొన్నారు.


చేసిన తీర్మాణం ప్రతిని చూపుతున్న పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు

అర్బన్ గ్రామాలకు విముక్తి కలిగించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నగరంలో విలీనం అయ్యే 8 గ్రామాలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విముక్తి కల్పించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. బుధవారం వాకలపూడి యాదవ కళ్యాణ మండపంలో మాజీ సర్పంచ్ గింజాల శ్రీనివాసరావు అధ్యక్షతన పౌర సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ అర్బన్‌లో 8 గ్రామాలను కలపాలనే డిమాండ్‌తో రాజకీయాలకు అతీతంగా 8 గ్రామాల ప్రజలు అభిప్రాయాల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల అభిప్రాయాలను ప్రభుత్వ పెద్దలను కలిసి వివరించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. సమావేశంలో మండా సింహాద్రిరాజు, ఎం.సత్యనారాయణ, వీరగని వేంకటేశ్వరరావు, సిహెచ్ నల్లబాబు, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు నిర్భయంగా తెలియజేయండి'

ప్రజాశక్తి - పెద్దాపురం

బాలలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదిలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె స్థానిక నవోదయ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాల, బాలికలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ సభ్యులు వివిధ పాఠశాలల సందర్శించి బాలల హక్కులపై వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. సమస్యలు ఉన్నప్పుడు బాలలు ఆ సమస్యలను ఏ విధంగా, ఎవరికి తెలియజేయాలో బాలలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. సమస్యలను తెలియచేసినప్పుడే ఆ సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని గుర్తించాలని వివరించారు. ఈ పర్యటనలో నవోదయ వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య, ఎంఇఒ ప్రభాకర్ శర్మ, స్కూల్ అసిస్టెంట్ రామలక్ష్మి, నవోదయ ఉపాధ్యాయులు జగన్మోహన్‌రావు, ఆర్.సత్యనారాయణ, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు ఆదిలక్ష్మి

యాత్రికులతో ఆలయాలు కిటకిట

ప్రజాశక్తి - సామర్లకోట

తొలి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. విష్ణు, పాండురంగ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున కొత్తగా పెళ్ళైన జంటలను మరోమారు పెళ్లి కొడుకు, పెళ్లి కూతురుగా అలంకరించి ప్రత్యేక పూజాలతో, పిండి వంటలతో కుటుంబ సభ్యులు ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ, తిరిగి సాయంత్రం నుంచి రాత్రి వరకూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బైక్‌పై కూలిన చెట్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌టిఒ కార్యాలయ సమీపంలో బుధవారం ఒక చెట్టు కూలి మోటార్ బైక్‌పై పడటంతో బైక్ నడుపుతున్న వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. స్థానిక మేదర వీధికి చెందిన సురేష్ మోటార్ బైక్‌పై తన స్నేహితుడిని బ్యాంకు కాలనీలో దించి తిరిగి వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మోటార్ బైక్ ధ్వంసం కాగా సురేష్ స్వల్పంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కోడి పందేలపై దాడి

8 మంది అరెస్టు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని వేల్ల చింతలగూడెంలో కోడిపందేల స్థావరంపై బుధవారం దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో 8 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. రూ.12,170 నగదు, రెండు కోడిపుంజులు, రెండు కత్తులు, 14 బైకులు సీజ్ చేసినట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు.